సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 17 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# గంజాయి పట్టివేత ...ముగ్గురు అరెస్టు

## సీఐ శ్రీనివాసులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరు మామిళ్ల పట్టణంలోని రంపాడు రోడ్డు ఎల్లమ్మ గుడి వద్ద అక్రమంగా గంజాయి విక్రయిస్తుండగా పోరు మామిళ్ళకు చెందిన మహమ్మద్ గౌస్, కలసపాడుకు చెందిన వావిళ్ళ రమణయ్య, మైదుకూరు కు చెందిన ఆసిఫ్ లను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరి గింది. రాజమండ్రికి చెందిన పవన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. అలాగే వారి వద్ద నుండి 2570 గ్రాముల గంజాయి మరియు వెయ్యి రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు సీఐ తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండారెడ్డి ఏఎస్ఐ మూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# రాజంపేటపై..... ఎందుకంత కక్ష..?







### ప్రభుత్వం ఏదైనా రాజంపేటపై చిన్న చూపేలా?
### పార్లమెంట్ కేంద్రం పరువు తీసేందుకే కంకణం కట్టుకున్నారా!
### ప్రజల బాధలు నాయకులకు పట్టవా?

పేరు గొప్ప ఊరు దిబ్బ అనే నానుడు ఎక్కడైనా ఉందా అంటే పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట టక్కును గుర్తొస్తుంది. గుర్తు రావడమే కాదండోయ్ ఈ సామెతకు అచ్చు గుద్దినట్లు సరిపోతుంది. ఎందుకంటే రోజురోజుకు రాజంపేటలో ప్రజలకు దూరమవుతున్న వసతులు చూస్తుంటే అలాంటి సామెత ప్రతి ఒక్కరి నోట నానుతుంది. ఇప్పటికే జిల్లా కేంద్రం రాయచోటికి తరలించి ప్రజలను నట్టేట ముంచారు. జిల్లా కేంద్రాన్ని అడ్డుపెట్టుకొని ఒక్కొక్కటిగా ఇక్కడ నుండి కార్యాలయాలు తరలించి ఏమి కావాలన్నా రాయచోటికి వచ్చేలా పార్లమెంట్ కేంద్రంలో నివసించే ప్రజలపై కక్షగట్టి మరి పాలకులు ప్రవర్తిస్తున్నారు. మరి రాజంపేటపై అంతగా కక్ష కట్టడానికి కారణం ఏమిటో నాయకులకే తెలియాలి.



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఉమ్మడి కడప జిల్లాలో మినీ గల్ఫ్ అంటే టక్కున గుర్తొచ్చే పేరు రాజంపేట. మహామహులు ప్రాతినిధ్యం వహించిన పార్లమెంట్ కేంద్రం కూడా రాజంపేటే. ఉమ్మడి జిల్లా ఉన్న సమయంలో కూడా జిల్లా కేంద్రం కడప ఉంటే రెండవ కేంద్రంగా రాజంపేటలో కొన్ని జిల్లా స్థాయి కార్యాలయాలు కొనసాగేవి. అయితే రాజంపేట ప్రజల దురదృష్టమో లేక రాజంపేట ప్రజలపై పాలకులకు ఉన్న నిర్లక్ష్యమో తెలియదు కానీ మెడికల్ కాలేజీ ఇక్కడ కేటాయించి మదనపల్లికి తీసుకు పోయినప్పుడు జిల్లా కేంద్రం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇక్కడ ప్రజల ఆకాంక్షలు కానీ, వారి భవిష్యత్తును గాని పట్టించుకునే పాలకులు లేకపోవడంతో జిల్లా కేంద్రం కూడా రాయచోటికి తరలించి ఇక్కడ ప్రజలను నిలువునా మోసం చేశారు. అయితే కొద్ది రోజులు నానా హంగామా చేసిన నాయకులు తర్వాత చేసిన మోసాలను మర్చిపోయారు. ఇంకా ఏమి చేసినా ఇక్కడ ప్రజలకు చీమకుట్టినట్టు కూడా ఉండదనే ఆలోచనలతో పాలకులు ఒక్కొక్క ప్రభుత్వ కార్యాలయాన్ని రాయచోటికి తరలించి, రాజంపేట ప్రజలు ఎవరైనా ప్రతి అవసరానికి రాయచోటి గడప తొక్కేలా చర్యలు తీసుకొని రాజంపేట ప్రజలపై తమకున్న ఆక్రోసాన్ని అన్ని విధాల చూపిస్తు 7లో

# గంజాయిపై ప్రత్యేక నిఘా

### గంజాయి తరలిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్ - 19 వేలు నగదు స్వాధీనం
### రెండు బైకులు సీజ్ : సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ రోషన్, ఎస్సై ప్రతాప్ రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: గంజాయి తరలిస్తున్న నలు గురు యువకులు అరెస్ట్ వారి నుంచి ఒకటిన్నర కేజీ గంజాయి రెండు బైకులు, 19వేలు నగదును స్వాధీనం చేసుకున్నామని సీఐ రోషన్ తెలిపారు, ఆదివారం సాయంత్రం కమలాపురం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ ప్రతాపరెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి రమాకాంత్ పర్యవేక్షణలో కమలాపురం టౌన్, చుట్టు పక్కల ప్రాంతాలలో గంజాయి తాగే అల వాటు ఉన్న వారికి అలాగే గుజాయిని అమ్ముతున్న సమాచారం ఉంద న్నారు, అప్పటినుంచి వారిపై నిఘా ఉంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిస్టిక్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ కడప వారు కమలాపురం నిబ్బందికి రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఏఎం 9 గంటలకు, సిబ్బంది సహాయంతో మండల పరిధిలోని టి. చదివిరాళ్ల గ్రామం సమీపములోని సాయిబాబా గుడి వద్ద గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు, ఈ గంజాయి తరలిస్తున్న వారు చదిపిరాళ్ల గ్రామానికి చెందిన చిట్టి ప్రతాప్ రెడ్డి, కడపకు చెందిన శ్రీనివాసులు, చెన్నూరుకు చెందిన కాటయ్య, జంగుపల్లికి చెందిన నరేష్‌ను పట్టుకుని, వారి నుండి 1 కేజీ 500 గ్రాముల గంజాయిని, 2 బైక్ లను, 19,000 రూపాయల నగదును స్వాధీన పరుచుకుని వారిపైన క్రిమినల్ కేసు నమోదు నమోదు చేశామన్నారు, చదిపిరాళ్లకు చెందిన చిట్టి ప్రతాప్ రెడ్డి చెడు వ్యసనాలకు అలవాటు పడి సుల భంగా డబ్బు సంపాదించడం కోసం గంజాయిని అక్రమంగా రవాణా చేయ డం, అమ్మడం వృత్తిగా అలవాటు చేసుకొని, గతంలోనూ వైజాక్ లో అరెస్ట్ కాబడి జైలు నుండి బయటకు వచ్చాక శ్రీనివా సులు, కాటయ్య, నరేష్‌తో కలిసి ముఠాగా ఎర్పడి, అక్రమంగా వైజాక్, అరకు, రాజమండ్రి ప్రాంతాల నుండి గంజాయిని తీసు కుని వచ్చి అమాయకులకు అమ్మేవారని తెలిపారు. ప్రభుత్వ నిబం ధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు, కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# నేను ఎప్పటికీ ఒకేలా ఉంటా

### రాముడన్న మంత్రి అయ్యాక రాయచోటికి ప్రత్యేక గుర్తింపు
### రాబోయే ఐదేళ్లలో రాయచోటి రూపు రేఖలు మారుస్తా
### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ రాయచోటి నియోజకవర్గం అభివృద్దే తమ ధ్యేయంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భారీ జన సందోహం మధ్య అటహాసంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల ప్రేమ, అభిమానం ఎన్నటికీ మరువలేనని రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 3లో

# ప్రజా హితమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే మాధవిరెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్ : ప్రజా హితమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి పేర్కొన్నారు కడప నగరంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆమె ప్రజలకు భరోసా ఇచ్చారు. అనంతరం మాధవిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కారం అందించడం ఎన్‌డియే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇచ్చిన మాట నిలుపుకోవడం ముక్యమంత్రి ధ్యేయమన్నారు. ఎన్నికల సందర్భంగా టిడిపి ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుతుందని తెలిపారు. ఇటీవల సంబవించిన విజ యవాడ వరద బాధితులను ఆదుకోవడంలో సిఎమ్ చంద్రబాబు విజయం సాధించారాని ఆమె కొనియాడారు. ప్రజలకు అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు.

# ఘనంగా విలాద్ ఉన్ నభి వేడుకలు




కడప కార్పొరేషన్,మేజర్‌న్యూస్: విలాద్ ఉన్ నభి సందర్భంగా విలాద్ జూలూస్ ఆధ్వర్యంలో కడప లో భారీ ర్యాలీ నిర్వహించారు. కడప అల్మాస్ పేట సర్కిల్ నుంచి ప్రారంభంమైన ర్యాలీ చిలకల బావి, రెండో గాంధీబొమ్మ, వన్ టౌన్ సర్కిల్, గోకుల్ సర్కిల్, 7రోడ్స్, పాత బస్టాండ్ సర్కిల్ మీదుగా గుంతబజార్ వరకు కొనసాగింది.మహమ్మద్ ప్రవక్త స్మరిస్తూ కొనసాగిన ర్యాలీలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు.. విఎస్ అమీర్ బాబు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీలు నాయకులు, హిమాములు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు వేలాది మంది సంఖ్యలో పాల్గొన్నారు.

# వికలాంగుడికి వీల్ చైర్ వితరణ



కలసపాడు, మేజర్‌న్యూస్: కాశినాయన మండలంలోని నాయిని పల్లె గ్రామానికి చెందిన వెంకట ప్రసాద్, సుజనల కూమారుడు కొప్పరపు జశ్వంత్ కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. తల్లితండ్రులు ఎంత ఖర్చు పెట్టి ఆసుపత్రులన్నీ చూపించిన ప్రయోజనం లేకుండా పోయింది. మంచానికే పరిమితమై బాత్రూంకి వెళ్ళాలన్న ఇబ్బంది పడతున్నామని వీల్ చైర్ సహాయం చేయాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వెంకటనే స్పందించిన రామకృష్ణా రెడ్డి వీల్ చైర్ అందించి తన సేవాభావాన్ని చాటుకున్నాడు. రామకృష్ణారెడ్డికి ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# ఈక్రాప్ పంట నమోదుకు గడువు పెంపు

తొండూరు మేజర్‌న్యూస్: స్ధానిక తొండూరు మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట వేసిన రైతుకు ఈక్రాప్ నమోదు ఈనెల 16వ తేదీ వరకు గడువు ఇచ్చింది కానీ కొన్ని ప్రాంతాల వరదల కారణంగా ఈ గడువును సెప్టెంబర్ నెల ఆఖరి వరకు పొడిగించడం జరిగింది. కావున రైతులు తమ యొక్క పంట వేసినా వివరాలను మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద తమ యొక్క పంట వివరాలను నమోదు చేసుకోవాలని తొండూరు మండలం వ్యవసాయ అధికారి ఎస్.మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు కావున రైతులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని తమ యొక్క పంటలు వివరాలను ఈ క్రాపింగ్ ద్వారా నమోదు చేసుకొని పంటల యొక్క ఇన్సూరెన్సును పొందుటకు అవకాశం కలదు.

# దీనబంధు ఆశ్రమానికి రూ.లక్ష వితరణ



వేంపల్లె,మేజర్‌న్యూస్: స్థానిక విశ్రాంతి ఎంఇఓ ఆర్.రామ్మోహన్ రెడ్డి మనవరాలు ధృతి పుట్టిన రోజు సందర్భంగా ఇప్పట్ల గ్రామంలోని దీన బంధు మానసిక వికలాంగుల ఆశ్రమానికి రూ.లక్ష వితరణ చేశారు. సోమవారం చిన్నారి ధృతి తల్లిదండ్రులు డాక్టర్ ఆర్.హరికిరణ్ రెడ్డి, డాక్టర్ అరుణలు రూ.లక్ష నగదును ఆశ్రమ నిర్వాహకుడు కె.జనార్ధన్ రెడ్డికి అందజేశారు. ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులకు ఆరు నెలల పాటు సరిపడా భోజన ఏర్పాటు కోసం విరాళం అందజేసినట్లు దాతలు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకుడు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విరాళం చేయడం అభినందనీయమన్నారు. చిన్నారి ధృతికి భగవంతుని ఎల్లవేళలా ఉండాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు, విశ్రాంతి ఎంఇఓ రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటితో ముగియనున్న శ్రీరంగనాధుని నూలు పుజా ఉత్సవాలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : నేడు హంస వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్న శ్రీ రంగనాథ స్వామి.లి పులివెందులలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో నూలు పూజ ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. గత తొమ్మిది రోజుల నుంచి ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నేడు చివరి రోజు హంస వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

# దరిత్రీకి రక్షణ పొర ఓజోన్ పొరు

## కరస్పాండెంట్ రామకృష్ణ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని వైష్ణవి సీబీఎస్ ఈ పాఠశాల విద్యార్థులు ఓజోన్ డే సందర్భంగా పట్టణంలో భారీగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ మన ఇంటికి పైకప్పు ఎలానో మన భూమికి ఓజోన్ పొర అలాంటిదని, దానిని మనము కాపాడుకోకపోతే మన కన్నును మనమే పొడుచుకునే వాళ్ళం అవుతామన్నారు. ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విద్యార్థులకు తెలిపారు. అలాగే ప్రధానో పాధ్యాయులు కళ్యాణి మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బతినడానికి గల కారణం పర్యావరణ కాలుష్యమే అన్నారు. కావున ఇంధన వనరుల వాడకా న్ని తగ్గించి విద్యుత్ పరికరాలను వాడాలన్నారు. చెట్లను విరివిగా నాటాల న్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఆక్సిజన్ లేకపోతే ఎలా ఉంటుందో అనే విష యాన్ని నాటడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అతినీలోహిత కిరణాల వలన ఎలాంటి ప్రమాదాలు కలుగుతాయో ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.

# మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న సయ్యద్ సలావుద్దీన్



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా సోమవారం కడప నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఇందులో ప్రముఖ సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ పాల్గొన్నారు ఈ ర్యాలీ నగరంలోని తాలింఘర్ అల్మాస్పేట నుండి రెండవ గాంధీ విగ్రహం ,గోకుల్ సర్కిల్, ఏడు రోడ్ల మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఉన్న మసీదుకు చేరుకుంది ర్యాలీలో మొహమ్మద్ ప్రవక్త పేరుతో నాతియా మెహఫిల్ అలంకరించారు. ఇందులో వందలాది మంది ముస్లిం మైనార్టీలు సోదరులు పాలొన్నారు. మౌలానా మొహమ్మద్ అలీ బగ్దాది మత పెద్దలు సమక్షంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రముఖులు అమీర్ బాబు, నజీర్ అహ్మద్, అలీ ఖాన్ (న్యాయవాది), మహమ్మద్ అలీ, డాక్టర్ నజీము ద్దీన్, నాసిర్ అలీ, వీళ్లతో పాటు ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు పోలీసులు అధికారులు ఎలాంటి ప్రమాదాలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ తో ఇబ్బంది లేకుండా తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కరపత్రాలు పంపిణి




కడప అర్బన్ మేజర్ న్యూస్: జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్, చైతల్య ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాల వల్ల యువత తప్పుదోవ పడుతున్న ఈ తరుణంలో మాదక ద్రవ్యాలతో ఎలాంటి అనార్ధాలు ఎదురవు తాయో, ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయో తెలిపారు మాదకద్రవ్యాలు వాడడం వలన యువతీ యువకులకు, ప్రజలకు కలిగే వివిధ నష్టాలు గూర్చి విషయాలను కరపత్రాల మీద ముద్రించి కడప నగరంలో ముఖ్య ప్రాంతాలైన మసాపేట, మాచుపల్లి బస్టాండ్ నుండి దేవుని కడప, రాజీవ్ పార్క్ కంది పాలెం ఎర్రముక్కపల్లి, తదితర ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు యువత కు మాదక ద్రవ్యల వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు . ఇందులో శ్యాంసున్ రక్షణ యూత్ ధీరజ్, కారుణ్య, రత్న కుమార్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# లింగాల మండల వ్యాప్తంగా నేడు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో మంగళవారం జరగబోయే స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహిస్తారు. ఆయా గ్రామాలలో స్వచ్ఛత హి సేవ ర్యాలీగా నిర్వహిస్తారు. ఆ ర్యాలీలో అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.అలాగే 17-9-2024 నుండి 2 -10 2024 వరకు ప్రతి పంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో లోకేష్ తెలిపారు.

# అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

**రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు**



రాయచోటి మేజర్ న్యూస్ : అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం రాయచోటీ పట్టణం పాత రాయచోటి శివాలయం వీధి గంట బడి ముందు బాగానా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దగ్గరికి కటారు శివ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబుకి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మండ్ల సతీష్, నాగ,జగన్, సాయి,దుర్గ, శ్రీను, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, ప్రసాద్, సహదేవ, ముని పాల్గొన్నారు

# మదనపల్లె టీచర్లకు కలాం విజన్ జాతీయస్థాయి అవార్డులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పఠాన్ మహమ్మద్ ఖాన్,ఆర్.వి.రమణ,షేక్ ముబారక్ బాషా, ఎల్.బాబాజాన్లకు కలాం విజన్, యువతేజం ట్రస్టు ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయి. తిరుపతిలోని విశ్వం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మనవడు డాక్టర్ సుబ్రమణ్యం శర్మ చేతుల మీదుగా వారు అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అవార్డులు తమకు మరింత బాధ్యత పెంచిందన్నారు. మున్ముందు విద్యార్థులకు మరింత మెరుగైన విద్యాబోధన చేసి వారు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయులు, విద్యాధికారులు పాల్గొన్నారు.

# ఐ క్లినిక్‌ను ప్రారంభించిన మంత్రి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రిని సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో అందరికీ అందుబాటులో కంటి వైద్యశాల ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. కంటి వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి కంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. రాబోయే రోజుల్లో శ్రీ నేత్రాలయ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# నేడు మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోడూరు రాక

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్ర ఆర్టీసీ శాఖ మాత్యులు మండి పల్లి రాం ప్రసాద్ రెడ్డి మంగళవారం రైల్వేకోడూరుకు రానున్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మంగంపేట గ్రామం నందు ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. రైల్వే కోడూరు పురాతన సమస్యలు మంత్రితో చర్చించి వాటిని ప్రారంభించేం దుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ తెలిపారు. ఆదివారం కడపలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ సోమవారం జిఎంసి లోని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధుల ద్వారా పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ సునీల్ మాట్లాడుతూ తమ అకాడమీ నుంచి 14 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొని పతకాలు సాధించినట్లు తెలిపారు.సబ్ జూనియర్ విభాగంలో ఎం.ప్రతీక్, వై.దక్షిత, కె.లేఖ్య, కె.పునీత్ జూనియర్ విభాగంలో బి.గౌతమ్, ఎం. రితేస్ (నాని) స్వర్ణ పతకాలు సాధించారని, టీ.కోమల్, వాఫిక్, యువన్ సాయి కృష్ణ, సాయి సాత్విక్ రజతం, కె.బాలాజీ, కె.లాలిత్య హలర్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. టైక్వాండో సాధన తో ఆరో గ్యంతో పాటు ఆత్మరక్షణ, విద్యా, ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, సభ్యులు రాయల్, మధు సూదన్, శ్రీహరి, మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కోచ్ లు చంద్రశేఖర్, గంగారాం, కె.నాగరాజ, ప్రముఖ ఆంగ్లభాష బోధకుడు యానాది, గణిత ఉపాధ్యాయులు హరి పాల్గొన్నారు.

# గురువులను సన్మానించుకోవడం మధుర జ్ఞాపకం

**- వివేకానంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం వెంకటరమణ**



మదనపల్లె,మేజర్ న్యూస్ : 33 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం అనగా 1991 సంవత్సరంలో కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కళాశాలలో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసిన నాటి విద్యార్థులు,నేటి ఉపాధ్యాయులు మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం తర్వాత మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లి, మాయాబజార్ నందు వివేకానంద మున్సిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయుడు పురం వెంకటరమణ ఆధ్వర్యంలో అందరు కలిసి తమ పూర్వ గురువులను ఆహ్వానించినా వారికి పాదాభివందనాలు చేసి వారి యొక్క ఆశీస్సులు తీసుకున్నారు.సోమవారం వారికి ఘనంగా సన్మానాలు చేసి నాటి మధుర అనుభవాలు తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.నాటి మిత్రులు ఒకరికొకరు పరస్పరం అనుభవాలు వంచుకొన్నారు. ఆనందభాష్పాలతో ఉల్లాసంగా కేరింతలతో ఆటలు పాటలతో మరొకసారి విద్యార్థులుగా మునిగి తేలారు.నాటి గురువులు విశ్వనాథ్, వెంకటరమణ, శ్రీనివాస్, కళావతి, చర్చిల్, రాఘవరెడ్డి, శ్రీరామ రెడ్డి, గంటలప్ప, శ్రీనివాస గౌడలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవేంద్ర రెడ్డి, మోహన్, రవి కుమార్, దిన దయాల్, చలపతి, వెంకటరమణ, ప్రేమ మహాలక్ష్మి,విజయ్ కుమారి ఇందిరా, భారతి, శివా చారి, భాస్కర,దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాక్షులను విచారించిన డిఎస్పి





కలికిరి మేజర్ న్యూస్ : ఎస్సీ ఎస్టీ కేసు నమోదవడంతో డీఎస్పీ సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం విచారణను చేపట్టారు. పోలీసుల కథనం మేరకు కలికిరి టౌన్, మిషన్ కాంపౌండు వద్ద నివాసం ఉండు గడ్డం ఏసురాజు అను వ్యక్తిని కలికిరికి చెందిన కొంతమంది వ్యక్తులు తనపైన దాడిచేసి, కులం పేరుతో దూషించినట్లు కలికిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో బాధితులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీంతో సోమవారం రాయచోటి ఇంచార్జ్ సుధాకర్ కలికిరి వచ్చి దర్యాప్తులో బాగంగా సాక్షులను విచారించినట్లు పోలీసులు తెలిపారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



రాయచోటి, న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ , డయాలసిస్ సెంటర్ నందు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా సుమారు 100 మందికి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి అనంతరం వచ్చిన రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వీరు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి రాజకీయంగా ఎదిగి, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ నిర్మల్ కుమార్, ధీరజ్, బత్తుల హరిబాబు, ప్రవీణ్, రోషన్, మల్లికార్జున పాల్గొన్నారు.

# నేను ఎప్పటికీ ఒకేలా ఉంటా...

(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప మంత్రి పదవి ఇవ్వడం ఆయనను జీవితంలో ఎన్నడు మరువలేనన్నారు. నాకు మంత్రి పదవి రావడంతో రాష్ట్రంలోనే రాయచోటికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అదేవిధంగా రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల రుణాన్ని తీర్చుకుంటానన్నారు. నేను మంత్రి అయినప్పటికీ ఎప్పటికీ ఒకేలాగా ఉంటానని గతంలో ఎలా ఉన్నానో అదే చొక్క అవే చెప్పులు అదే స్టైల నాలో ఎటువంటి మార్పు రాదని రాముడన్న ప్రజలకు భరోసానిచ్చారు. 32 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కోవడం జరిగిందని నేడు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఒక గొప్ప స్థాయికి తీసుకొచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేనని రాబోయే రోజులలో ఎవరికి లొంగకుండా జీవితాంతం ప్రజల కోసం పనిచేస్తానన్నారు. రాయచోటి అంటే ఎవరికీ తెలియని ఈ ప్రాంతాన్ని నేను మంత్రి అయ్యాక 175 నియోజకవర్గాలలో రాయచోటి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. గతంలో ఏ మంత్రి చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన 90 రోజులకే అవసరాన్ని బట్టి రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల నూతన బస్సులను ప్రారంభించి రవాణా శాఖకు ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వివిధ పనులలో నిమగ్నమై సమయానికి భోజనం తినకుండా ప్రజలకు ఎలాంటి పనులు చేస్తే మేలు జరుగుతుందని నిరంతరం వారి సంక్షేమం కోసం ఆలోచించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం మూడు నెలలు మాత్రమే పూర్తయిందని రాబోయే ఐదు సంవత్సరాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు మరింత చేరువవుతామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సామాన్య ప్రజలకు కూడా గౌరవం కల్పించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. పనిచేయని అధికారులను సహించేది లేదని హెచ్చరించారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్విత నీటి సమస్య పరిష్కరించేందుకు ఈ 90 రోజుల కాలంలో 56 నూతన బోర్లు వేసి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో 15 వేల కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కడప నుంచి రాయచోటి వరకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పేదల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరుగుతోందని త్వరలో రాయచోటి పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి నూతన టిడిపి కార్యాలయం వరకు భారీ జన సందోహం మధ్య వారి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లక్కిరెడ్డిపల్లి పట్టణంలోని మూడు రోడ్ల సర్కిల్‌కు చేరుకోగానే టిడిపి నాయకులు రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి క్రేన్‌తో గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ మాజీ ఎంపీటీసీ యువ నాయకుడు మదన్మోహన్ సీనియర్ నాయ కుడు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు జయరాం రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాల టిడిపి నాయకులు జడ్పిటిసిలు ఎంపీ టీసీలు సర్పంచులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మేజర్ న్యూస్ : ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు "స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత" అనే ఇతివృత్తంతో "స్వచ్ఛతాహి సేవ - 2024" కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించి 10 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 1 వరకు "స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత" అనే ఇతివృత్తంతో స్వచ్ఛతాహి సేవ పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్ ను నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో 15 మంది అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1 వ తేది లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల మరియు కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా పరిశుభ్రపరచటం, సఫాయి మిత్రులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అందించడం ఉంటాయన్నారు. అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రలకు సన్మానం ఉంటాయన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## భాషా సేవకు గుర్తింపుగా గంగనపల్లికి సత్కారం



రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేట పట్టణానికి చెందిన తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణ తెలుగు భాషా వికాసాలకై చేస్తున్న కృషికి గుర్తింపుగా బద్వేలులో జరిగిన ఒక కార్యక్రమంలో ఘన సన్మానం అందుకున్నారు. మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు జయంతి ఉత్సవాలు బద్వేలు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశ మందిరంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఇందులో తెలుగు ఉపాధ్యాయులుగా, కవిగా, తెలుగు భాషా సంరక్షణ సమితి బాధ్యులుగా, భాషా వికాసాలకై గంగనపల్లి వెంకటరమణ చేస్తున్న కృషిని అభినందిస్తూ నిర్వాహకులు ఆయనను శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, నెల్లూరు పట్టణానికి చెందిన తిక్కన మహాకవి లలిత కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు ఆలూరు శిరోమణి శర్మ, రాయచోటికి చెందిన ప్రముఖ అవధాని లోకా జగన్నాథ శాస్త్రి, దేవీ ఉపాసకులు మాడుగుల శివ శ్రీ శర్మ పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం



కురబలకోట, మేజర్ న్యూస్ : మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అడ్వైసర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవంను ఓజోన్ పొర పరిరక్షణ కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 16న జరుపుకుంటామన్నారు.ఓజోన్ పొర క్రమంగా క్షీణిస్తోందని,దానిని సంరక్షించేందుకు మనం కొన్ని చర్యలు తీసుకోవాలని,ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని మనం జరుపుకోవాలన్నారు. ఈ రోజుల్లో మనం తీసుకునే ప్రతీ నిర్ణయమూ ఓజోన్ పొరను దెబ్బ తీస్తోంది. భూతాపం పెరిగినా,వానలు కురవకపోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవేనన్నారు.పాలపై మీగడలా ఈ ఓజోన్ అనే వాయువు భూమి చుట్టూ ఓ పొరలా అల్లుకొని ఉందని ఇది భూమి నుంచీ స్ట్రాటో ఆవరణంలో 15 నుంచీ 50 కిలోమీటర్ల మందంలో విస్తరించి ఉంది.సూర్యుడి నుంచీ వచ్చే అతినీలలోహిత కిరణాలు డైరెక్టుగా భూమిపై పడనివ్వకుండా ఓజోన్ పొర అడ్డుకుంటోందన్నారు.దీని ఫలితంగా భగభగమండే కిరణాలు మనపై పడకుండా ఉంటున్నాయి. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి రంజిత్ భాస్కరన్, ఫస్ట్ ఇయర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్,డాక్టర్ రష్మీ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటు మండుటెండలు అటుఎండుతున్న పంటలు



పీలేరు మేజర్ న్యూస్ పూర్వపు చిత్తూరు కడప అనంతపురం జిల్లాలలో ఎండలు మండుతున్నాయి. పంటలు ఎండుతున్నాయి. సెప్టెంబర్ నెలలో కూడా ఏప్రిల్ మే నెలలు గుర్తుకొస్తున్నాయి. ఉష్ణోగ్రత 42 డిగ్రీలకు చేరింది. సుమారు మూడు జిల్లాలలో రెండు లక్షల ఎకరాలలో రైతులు వేరుసెనగ పంటలను వేసుకున్నారు తొలకరి వానలకు మునుపు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తొలకరి వానలు ఆశాజనకంగా కురిశాయి దీనికి తోడు వ్యవసాయ శాఖ వారు సకాలంలో వేరుశనగ విత్తనాలను సబ్సిడీ ధరలతో పంపిణీ చేశారు రైతులు దుక్కులు దున్నుకొని విత్తనాలను తమ పొలాలలో అదును పదును ఉన్నప్పుడు వేసుకున్నారు ఒక్కొక్క ఎకరానికి సుమారు 15 వేల నుండి 20వేల రూపాయల వరకు ఖర్చు పెట్టుబడి పెట్టారు. గింజలు వేసిన తర్వాత మేఘాలు ముఖం చాటేసాయి జూలై నెలలో రెండుసార్లు స్వల్పంగా వర్షాలు పడ్డాయి గత 45 రోజులుగా వర్షాలు పడలేదు. వేరుశనగ పంట ఎండిపోతుండటంతో రైతులు దిగాలు పడుతున్నారు. చెరువులు బావులు కుంటలు ఎండుతున్నాయి. బోర్లలో నీటి మట్టం తగ్గాయి గ్రామాలలో 80శాతం రైతులు పాల దిగుబడి ప ఆధారపడి జీవనం సాగిస్తున్నారు ఇప్పట్లో వర్షాలు పడే సూచనలు కనపడడం లేదు . వ్యవసాయ శాఖ ద్వారా ఈ పంట నమోదు చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని ఒక్కొక్క ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రైతులు కోరుతున్నారు.

## కాసులిస్తేనే సర్వే - లేదంటే కాళ్ళరగాల్సిందే

### ఫ్రీ హోల్డ్స్ సర్వే వీరికి కల్పవృక్షం

కురబలకోట మేజర్ న్యూస్ : కురబలకోట మండలంలో రెవిన్యూ డిపార్ట్మెంట్లో ఎలాంటి భూ సర్వే కావాలన్నా మధ్యవర్తులను సంప్రదించాల్సిందే. వారిద్వారా వీరికి కాసులు ముట్టచెపితే కానీ సర్వే కు రాని పరిస్థితి నెలకొంది.మండలంలో 13 గ్రామ సచివాలయాలు ఉన్నాయి.ప్రతి సచివాలయంలో ఒక సర్వే అసిస్టెంట్ ఉన్నారు.వీరితో పాటు ఒక మండల సర్వే యర్ ఉన్నారు. రెవిన్యూ శాఖలో భూముల కు సంబంధించి ఎలాంటి సర్వే కావాలన్నా రైతుల మధ్య భూ వివాదాలు తలెత్తకుండా ఉండాలన్న సర్వేదే ముఖ్యపాత్రగా ఉంటుంది. అలాంటిది మండలంలో 13 సర్వేయర్లు ఉన్న సర్వే కోసం ఎన్ని అర్జీలు వచ్చినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.అదే కాసులిస్తే కారుచీకట్లోనైనా వచ్చి సర్వే చేటారని లేదంటే కాళ్ళు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరగాల్సిందేనని అంటున్నారు.సర్వే కోసం దరకాస్తు పెట్టి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదని పలువురు వాపోతున్నారు. తహసీల్దార్ కు అర్జీలిచ్చినా సర్వే యర్ తమవద్దకు రాలేదంటూ కాలయాపన చేస్తుంటారని అంటున్నారు.భూముల ఫ్రీ హోల్డ్స్ సర్వే వీరి పాలిట కల్పవృక్షం గా మారింది.మీభూమి మీ పేరుతో ఉన్నట్లు సర్వే కావాలంటే అడిగినంత ఇచ్చుకోవాలని లేదంటే మీపేరున లేనట్లు రాస్తామని బెదిరిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు.ఏది ఏమైనా మండలంలో సర్వే కావాలంటే కాసులిచుకోవాలి లేదా కాళ్లరిగేలా తిరగాల్సిందేనని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.వీరిపై పై అధికారులకు కూడా పిర్యాదు చేయనున్నట్లు పలువురు చెప్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్"

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్బర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గంలోని చిన్నమండెం మండలం, బోరెడ్డిగారి పల్లెలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్న మయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

# నల్లారి తనుజా రెడ్డికి పార్టీలో కీలక పదవి ఇవ్వాలి



పీలేరు మేజర్ న్యూస్ మాజీ మంత్రి స్వర్గీయ నల్లారి అమర్నాథ్ రెడ్డి కోడలు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సోదరుని భార్య యంగ్ డైనమిక్ లీడర్ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డికు టిడిపి మహిళా విభా గంలో కీలక పదవిని ఇవ్వాలని నియోజకవర్గంలోని మహిళలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును పత్రికముఖంగా కోరుతున్నారు. గత ప్రభుత్వం అరాచక పాలనలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులతో పటు కిషోర్ కుమార్ రెడ్డి పై తప్పుడు కేసులను పెట్టారు సుమారు 70 మందిపై విచక్షణ రహితంగా కేసులు పెట్టడంతో తనుజా రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారు బాధిత కుటుంబాలను ధైర్యం నింపి వారిని పరామర్శిం చారు. మీ వెనుక నేనున్నాను నా భర్తతో పాటు చంద్రబాబు నాయుడు ఉన్నారు మీరు అధైర్య పడవలసిన అవసరం లేదని భవిష్యత్తులో మనం దరికీ మంచి రోజులు వస్తాయని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ప్రచారంలో ఎన్నికల ప్రచారంలో అలుపెరుగక రాత్రి పగలు నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో తిరిగి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికు ల గుర్తుకు ఓటు వేయాలని అలాగే తన భర్త నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆమె ఊరు వాడ ఇంటింటికి తిరిగి ఓటు వేయించారు. నల్లారి కుటుంబానికి 80 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉన్నది. ఇలాంటి ధీరవనిత అయిన నల్లారి తనూజా రెడ్డికు రాష్ట్రస్థాయిలో మహిళా విభాగంలో కీలక పదవిని ఇవ్వాలని మహిళలు చంద్రబాబు నాయుడును కోరుతున్నారు.

## మంత్రి మండిపల్లిని కలిసిన వై.జి.సురేంద్ర



కురబలకోట , మేజర్ న్యూస్ జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సోమవారం కురబలకోట మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వై.జి. సురేంద్ర కలిశారు. ఆయనతో కలిసి లక్కిరెడ్డిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో తుమ్మచెట్లపల్లి సూరి,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాగూరి విశ్వనాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన యర్రగుంట్ల విద్యార్థులు




యర్రగుంట్ల మేజర్‌న్యూస్: ఈనెల 14,15 తేదీలల్లో కడప పట్టణంలో జరిగిన తైక్వాండో టెంపుల్ అఫ్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వహించిన 1వ ఓపెన్ స్టేట్ తైక్వాండో 2024 ఛాంపియన్షిప్ నిర్వహించారని, అందులో పది బంగారు పతకాలు నాలుగు వెండి పథకాలు ఒక కాంక్ష పత్రం యర్రగుంట్ల విద్యార్థులు సాధించారని, ఈ పోటీలలో పురుషులు సీనియర్ విభాగంలో బంగారు పతకాలు రెండు వెండి పతకం ఒకటి సాధించారు. సీనియర్స్ మహిళా భాగంలో బంగారు పతకాలు రెండు వెండి పతకం ఒకటి కాంక్ష పథకం ఒకటి సాధించారు. జూనియర్ విభాగంలో బంగారు పతకాలు రెండు వెండిపథకాలు రెండు వచ్చాయి. సబ్ జూనియర్ విభాగంలో 4 బంగారు పతకాలు సాధించారు. సీనియర్ విభాగంలో ఎస్.అమానుల్లా, డి.సుజయ్ షాలోమ్, బంగారు పథకం సాధించారు. ఎస్. హసనైను వెండి పథకం సాధించారు. గర్ల్స్ విభాగంలొ మహిత, రిషిత, బంగారు పథకం సాధించారు. యం. గమన వెండి పథకం, యం. గగన కాంశ్య పథకం సాధించారు. జూనియర్స్ విభాగంలొ బాల సాయి సాత్విక్, చంద్రకాంత్ బంగారు పథకం, పి.ఎస్ షామీర్ హుస్సేన్, ఎస్. యజ్ఞహిత్ రెడ్డి వెండి పథకం సాధించారు.సబ్ జూనియర్స్ విభాగంలో పి. రెడ్డి సాకేత్, సి. వెంకట సాయి తులసి నాథ్, పి. యస్వంత్, యం. కార్తీక్ బంగారు పథకం సాధించినట్లు సీనియర్ మాస్టర్ సుమన్ బాబు యర్రగుంట్ల కోచ్ జాకట దినేష్ తెలిపారు.వివిధ జిల్లాల నుంచి సుమారు 300 మంది ఈ పోటిల్లో పాల్గొన్నట్లు వారు వివరించారు. గ్రాండ్ మాస్టర్ యం. నాగూర్ మాస్టర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్నట్లు వివరించారు. యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలం నందు శిక్షణ ఇవ్వబడుతుందని వారు తెలియజేసారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన పోస్టర్లు విడుదల

### డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి
### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజీవలి




పులివెందుల, మేజర్‌న్యూస్ : మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగముగా పోస్టర్‌లను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజీ వలి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భముగా సి.ఐ హాజీ వలి మాట్లాడుతూ గత రోజుల్లో డ్రగ్స్ సేవించే వారు చాలా అరుదుగా వుండేదని, కానీ నేడు యువత ఎక్కువగా డ్రగ్స్ సేవివించడం చాలా విచారకరమని తెలిపారు. డ్రగ్స్ సేవించేవారు ఎక్కువగా టీ.బి, క్యాన్సర్, కిడ్నీ వ్యాదులు వంటి ప్రమాదకరమైన దీర్ఘకాలిక జబ్బుల బారినపడి మంచానికి గురి అవుతుంటారని, తద్వారా కుటుంబం ఆరికంగా వెనుకబాటుకు గురి కావడం జరుగుతుంది అన్నారు. అదేమాదిరిగా డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను కోల్పోయి సన్నిహితులకు దూరంగా గడుపుతూ, తరచూ కోపంగా ఉంటూ ఉద్రేకానికి గురవుతారని తెలిపారు. కావున ఈ డ్రగ్స్ మహమ్మారిని అరికట్టుటలో భాగముగా పులివెందుల డి.యస్.పి పర్యవేక్షణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారి ఆద్వర్యంలో అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల యందు ఈ నెల 18 వ తేదీ నుండి అవగాహన సదస్సులు కల్పించేందుకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామమని కొనియాడారు. అదేవిధముగా తల్లితండ్రులు తమ పిల్లల చదువుతో పాటు వారి నడవడిక, స్నేహాలు, అలవాట్లు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ చెడు వ్యసనాలకు గురికాకుండా చూచుకోవలసిన భాధ్యత తమపై వుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ పోలీసులు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం తయారీ విధానం



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలం ఆకులగారి పల్లి గ్రామంలో సోమవారం మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అరటి రైతు రాజశేఖర్ రెడ్డి కి 400 లీటర్లు జీవామృతం తయారీ చేయించడం జరిగింది. 400 లీటర్ల డ్రమ్ముల్లోనికి, 20 కేజీల పేడ, 20 లీటర్ల మూత్రం, 4 కేజీల పప్పు దినుసుల పిండి,4 కేజీల నల్ల బెల్లం,గుప్పిడు పుట్ట మట్టి కలిపి తయారు చేయడం జరిగింది.వాటిని నాలుగు రోజులపాటు పొద్దున్నే సాయంత్రం ఒక కర్ర సహాయంతో కలదిప్పగా జీవామృతం తయారవుతాది తయారైన జవామృతాన్ని మొక్కలకు డ్రిప్ ద్వారా గాని మొదలగు గాని అందజేయవచ్చు మొక్కల రోగ నిరోధక శక్తి పెరగడానికి పిసికారి కూడా చేయవచ్చు భూమికి జీవామృతం వాడుకోవడం వల్ల భూమిలో సూక్ష్మజీవులు ఎర్రలు అభివృద్ధి చెంది సారవంతం పెరిగి పంటలు బాగా రావడానికి తోడ్పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్, ఇంటర్నల్ కమిటీ రిసోర్స్ పర్సన్ యశోద, రైతు రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఎపి విఆర్ఎ వెల్ఫేర్ అసోసియేషన్‌కు మంచూరి సూర్యనారాయణ రెడ్డి రూ. 10000 విరాళం



అట్లూరు, మేజర్‌న్యూస్: ఏపీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీటి ప్రవాహానికి విజయవాడ ప్రజలు వరదలతో నిర్వాసితులైన బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకుని ఎపి విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో ఈ సందర్భంగా క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్, టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి 10000 రూపాయలను విరాళాన్ని ఏపి విఆర్ఏ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశానికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా విజయవాడలోని వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. వరద బాధితుల కోసం ఎపి విఆర్ఏ వెల్ఫేర్ అసోసియేషన్ సాయం చేయాలని ముందుకు రావడం మంచి పరిణామం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లి పోగు నాగేశం, గుర్రాల హరికృష్ణ, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయులను పట్టుకున్న ఎస్ఐ మధుసూదన్ రావు

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలోని సోమవారం సాయంత్రం ఎస్సై మధుసూదన్ రావు తమ సిబ్బందితో కలిసి పార్నపల్లి గ్రామంలోని పడమటి వైపు పొలాలలో పేకాట ఆడుతున్న పన్నెండుమందిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి నగదు మూడు లక్షల పదహైదు వేల ఐదు వందల రూపాయలు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ లింగాల మండలంలో ఎక్కడైనా జూదం ఆడిన, అక్రమ మద్యం దొరికిన, ఎటువంటి గొడవలు పెట్టుకున్న, ర్యాష్ డ్రైవింగ్ చేసిన, ఇలాంటి వాటిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాజీపేట విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్, కస్తూర్బా స్కూల్ గర్ల్స్ హై స్కూళ్ల, మోడల్ స్కూల్ , ఆంజనేయ కొట్టాల పరమేష్ స్కూల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఖాజీపేట మండల కార్యదర్శి అభినయ్ మాట్లాడుతూ. కడప జిల్లా కాజీపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అలాగే టీచర్ల కొరత ఏర్పడతా ఉంది, ముఖ్యంగా %గ్లాసా% బాయ్స్ హై స్కూల్ నందు క్లాస్ రూమ్ చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా చేయాలని విద్యార్థులు అభ్యసించడానికి కంప్యూటర్లో పనిచేసే విధంగా చూడాలి, చదువుతో పాటు ఆట స్థలం ఏర్పాటు చేయాలని, అలాగే కస్తూర్బా స్కూల్ నందు విద్యార్థులు మరుగుదొడ్లు తో చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాగే అక్కడ వర్కర్లు తక్కువగా ఉన్నారు వాటిని వెంటనే భర్తీ చేయాలని, ఆట మైదానం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గర్ల్స్ హై స్కూల్ నందు హిందీ టీచర్, పిఈటి టీచర్ కొరత ఏర్పడింది, క్లర్కు కొరతా కూడా ఉంది. అదేవిధంగా ఆంజనేయ కొట్టాలు అప్పర్ ప్రైమరీ స్కూల్ నాడు నేడు పనులు పూర్తి కాకపోవడం వల్ల మందు బాబులకు నిలయంగం మారుతుంది. మోడల్ స్కూల్ నందు వంటగది లేక వంట చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వ అధికారులు కాజీపేట విద్యార్థులకు న్యాయం చేసే విధంగా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలోఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు సునీల్, హేంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎం.పీ పుట్ట మహేష్‌కు స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు



ఖాజీపేట మేజర్‌న్యూస్: మైదుకూరు బిడ్డ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా.సుధాకర్ యాదవ్ తనయుడు పుట్టా మహేష్ యాదవ్ పార్లమెంట్‌లో అఖండ విజయం సాధించి పార్లమెంట్‌లో ప్రమాణస్వీకారం చేసి మొదటి సారిగా మైదుకూరు గడ్డపై అడుగు పెడుతున్న ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్ యాదవ్‌కు స్వాగతము పలికేందుకు బైక్ ర్యాలీతో బయల్దేరిన ఖాజీపేట మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అనంతరం ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్‌కు గజమాలతో స్వాగతం పలికిన ఖాజీపేట మండలంలోని టిడిపి నాయకులు ఇరగంరెడ్డి.ప్రతాప్ రెడ్డి నంద్యాల.సుబ్బయ్య యాదవ్ టిడిపి నాయకులతో కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు సోమవారం ఖాజిపేట మండలంలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ నందు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో నంద్యాల రవి యాదవ్, కమలాపురం గౌస్, సిద్ధార్థ, కదిరుల్ల, జమ్మలమడుగు గుర్రప్ప, మీసాల విశ్వేశ్వర రావు, మీసాల రవి, శీలం రమేష్ జె.నాగేంద్ర మండలంలోని పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి పూజలకు ఆహ్వానము

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం ఈ.కొత్త పల్లి గ్రామ పంచాయతీ మోట్నూతలపల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు దాతలు మరియు భక్తుల సహకారం తో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పము లో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2024 ఆగస్టు నెల వరకు అనగా 28 నెల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తి చేసుకొని 17-9.2024 మంగ్లవారం శివభక్తుల ప్రోస్తాహంతో 29వ నెల పౌర్ణమి పూజలు సాయంత్రం 5 గం.నుంచి గణపతి పూజ,ఏకవార పంచామృత రుద్రాభిషేకము పూజ కార్యక్ర మములు జరు గును. ప్రతి ఒక్కరు ఈ పూజ కార్యక్రమము లో పాల్గొని స్వామివారి ఆశీస్సు లతో మీ ఇంటిల్లి పాది అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా వుండాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమాల్లో భాగంగా రాత్రి 6 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం కలదు.
**దాతలు :-** కదిరి వాస్తవ్యులు శ్రీ నాగిరెడ్డి శివకేశవ రెడ్డి (గవర్నమెంట్ టీచర్ లక్ష్మీదేవి పౌర్ణమి రోజు అన్న దానంకు 7,500 రూపాయలు విరాళము నొసగు దాతలు 8309041460 (ఫోన్ పే 9440425422)కు సంప్రదించగలరు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రామనపల్లి హరిజనవాడలో శనివారం పెనగలూరు పెద్ద పుల్లయ్య (54) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడు టి.గుర్రయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలు జరుపుటకు అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి అండగా రూ 2000 ఆర్థిక సహాయం సంఘం సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడితో పాటు కార్యదర్శి పి. పెంచలయ్య, కోశాధికారి వై.బ్రహ్మయ్య మరియు రామనపల్లి హరిజనవాడ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా వనిపెంట ఉమా



కడప, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు (ఏపియూడబ్ల్యూజె) ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటిలో ఖాజీపేట మండలం ఆంజనేయకొట్టాల గ్రామానికి చెందిన వనిపెంట ఉమామహేశ్వరిని జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కింజిర(కెటీవి) ఛానల్‌లో జర్నలిస్ట్, యాంకర్‌గా పనిచేస్తున్న ఉమా మహేశ్వరి ఏపియూడబ్ల్యూజె కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడటంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామ సుబ్బారెడ్డి, సాయంకాలం ఎడిటర్ సి.వెంకటరెడ్డి, ఇతర పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలి యజేశారు. జర్నలిస్ట్ సమస్యలపై తన వంతు పోరాటంలో భాగస్వామ్యం వహిస్తానని తెలిపారు. ఆమె ఎన్నికైన సందర్భంగా పలువురు రాజకీయ నేతలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా అభయ ఆంజనేయ స్వామి 41వ రోజు మండల పూజ



తొండూరు మేజర్ న్యూస్: తొండూరు మండలం మడూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో క్రీ.శే.మిద్దె రామయ్య కుమారులు మిద్దె గంగులయ్య మిద్దె నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా అభయ ఆంజనేయ స్వామి 41వ మండల పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ గత నెల ఆగస్టు 7వ తేదీన శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం చిన్నపిల్లల చేత కోలాటం నిర్వహించారు. ఈరోజు అనగా16వతేదీ సోమవారం 41వ రోజు మండల పూజ కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమం తాళాల భజన చేయడం జరుగుతుంది కావున గ్రామ ప్రజలు భక్తులు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మిద్దె రామయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె,మేజర్‌న్యూస్: మహమ్మద్ ప్రవక్త జీవన విధానం, ఆయన సందేశాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా తులసిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 1454 ఏళ్ల క్రితం మహమ్మద్ ప్రవక్త సౌదీ అరేబియా దేశంలోని మక్కా నగరంలో జన్మించారన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం రోజు పరమ పవిత్రమైన రోజు అన్నారు. ఆయన ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ గురువని తెలి పారు. ఆనాటి సమాజంలో సాంఘీక దురాచారాలను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు.

# అన్నా క్యాంటీన్లను సందర్శించిన కమిషనర్ వైఓ నందన్




కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :కడప నగరంలో సోమవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చెన్న కేశవ రెడ్డి ఇతర అధికారులతో కలిసి కడప పట్టణంలోని అన్నా క్యాంటీన్లను సందర్శించారు. ఈ సందర్శనలో జెడ్పి కార్యాలయం సమీపంలో, మున్సిపల్ కార్యాలయం పక్కన, మరియు పాత బస్టాండ్ వద్ద ఉన్న క్యాంటీన్లలో వివిధ సౌకర్యాలు, నిర్వహణ విషయాలు పరిశీలించారు. ఈ నెల 18వ తేదీన పెట్టిన అన్న క్యాంటీన్లలో ప్రారంభం కానున్న సందర్శనలో ప్రధానంగా నీటి సదుపాయాలు, ఫర్నిచర్, మరియు ఉపకరణాల నిర్వహణ పై సమీక్ష జరిగింది. నీటి సదుపాయాలు తగిన ప్రమాణాలలో లభిస్తున్నాయా, ఫర్నిచర్ సక్రమంగా ఉన్నదా, క్యాంటీన్ వినియోగంలో ఉన్న పరికరాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయా అనే అంశాలపై అధికారులకు కమిషనర్ గారు పరిశీలన చేసి, తగిన సూచనలు అందించారు. అన్నా క్యాంటీన్లలో సక్రమమైన నీటి సరఫరా కల్పించడం. ఫర్నిచర్ మరియు పరికరాల నిర్వహణకు మరింత జాగ్రత్తలు తీసుకోవడం. క్యాంటీన్లలో ప్రజలకు స్వచ్ఛమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం. అదేవిధంగా అన్నా క్యాంటీన్ యొక్క పరిసరాల నందు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎంట్రన్స్ నందు ఎటువంటి వాహనాలు లేదా వ్యాపారస్తులు అడ్డుగా ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. కమిషనర్ గారి సూచనలతో క్యాంటీన్ల నిర్వహణలో మరింత మెరుగుదల రావడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వైఓ నందన్, సూపర్డెంట్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ ఏఈలు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే సహించం

### జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్





కడప సిటి, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే సహించమని ఇందులో టిడిపి, బిజెపి లు జోక్యం చేసుకుంటే పతనం తప్పదని రాయలసీ మ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ హెచ్చరించారు సోమవారం నగరంలోని స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఇటీవల ఏడుగురు జడ్జీలతో కూడిన కమిటీ ఇచ్చిన తీర్పును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామని చెప్పారు కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆద్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లను ఎత్తి వేయడానికి కుట్ర పన్నుతోం దని మండిపడ్డారు ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన యస్సీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు 2014 లో ఎస్సీ వర్గీకరణ జోలికి రావడం వల్లే టిడిపి ప్రభుత్వం చంద్రబాబు అధికారం కోల్పోయారని చెప్పారు ఆర్టికల్ 341 ప్రకారం సవరణ చేయకుండా విభజించే హక్కు ఎవరికీ లేదన్నారు మందక్రిష్ణ మాదిగ దళిత జాతిని బిజెపి ప్రభుత్వంలోని నరేంద్ర మోడీకి తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏక పక్ష నిర్ణయం తీసుకుంటే న్యాయ వ్యవస్థ ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని అభిప్రాయపడ్డారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానానికి తూట్లు పొడిస్తే ప్రజా క్షేత్రంలో న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని అలా చేయడం కుదరదని గతంలో సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కు ఏ పార్టీ మద్దతు తెలిపినా ఆ పార్టీ కి బుద్ధి చెబుతామన్నారు అనంతరం రాయలసీమ ఇన్చార్జి మిట్టా సునీత కుమారి మాట్లాడు తూ గతంలో మాల మాదిగలు టిడిపికి మద్దతు తెలిపి గెలిపిం చారని అయితే చంద్రబాబు మాత్రం మాలల పట్ల వివక్ష చూపుతు న్నారని విమర్శించారు మళ్లీ ఇప్పుడు ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో ఎస్సీ వర్గీకరణను తెరపైకి తెచ్చి తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపితే పుట్టగతులుండవని హెచ్చరించారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాతిరి లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు నర్రా వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మొలక గోపాల్, జిల్లా ఆర్గనైజర్ పందిటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ముద్దనూరులో మంత్రి సత్య కుమార్ జన్మదిన వేడుకలు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ముద్దనూరులో జరిగాయి. ముద్దనూరు గ్రామానికి చెందిన గిరిబోయిన సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముద్దనూరు మండలం, కోడిగాండ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న యేసు కరుణాలయం లోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఈ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఇక్కడ కేకును కట్ చేసి, మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు అంతా మంచి జరగాలని కోరుకుంటూ ప్రార్థనలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నట్లు గిరిబోయిన సుధాకర్ యాదవ్ తెలిపారు.

## గుర్రప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన టిడిపి ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు తాలూకా మైలవరం మండలం గురప్ప స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బిరామీరెడ్డి. అనంతరం గుర్రప్ప స్వామి ఆలయ అభివృద్ధి పైన చర్చలు జరిపారు. కార్యక్రమం అనంతరంజమ్మలమడుగు మండలం బుక్కపట్నం ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన పాల శేఖర్ గారి విందుకు హాజరైన భూపేష్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు , మల్లికార్జున, ఆలయ కమిటీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తాం

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: పట్టాల పంపిణీలో పాలు పంపులు పంపు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు గ్రామస్తులు తెలిపిన వెనకాల మేరకు బీసీ కాలనీలో నిలిచిపోయిన 37 మందికి తిరిగి నష్టపరిహారం కట్టించి ఇళ్ల స్థలాల పంపిణీ చేస్తామని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు స్థానికేతరులైన వారిపై సమగ్ర విచారణ జరిపి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చార ఉద్యోగాలు వద్దని డి జెడ్ పాలసీకి ఆగిపోయిన నష్టపరిహారం తిరిగి చెల్లించి వారికి రాయిని అందజేసే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి అన్నారు మంత్రం రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను పునర్ పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని ఏ ఒక్కరు ఈ ప్రభుత్వంలో నష్టపోరని రూపానంద రెడ్డి తెలిపారు అనంతరం తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంటు కార్యదర్శి అనుమలగుండం చంద్రమోహన్ మాట్లాడుతూ స్థానికులకి ఉద్యోగ కల్పన లో డీజే పాలసీ విధానంలో న్యాయం జరగలేదని మంత్రికి విన్నవించారు బీసీ కాలనీవాసుల 32 మంది ఇళ్ల స్థలాలు విషయంలోనూ అన్యాయం జరిగిందని అర్జీలు రూపంలో వినతులు సమర్పించారు కార్యక్రమంలో కలెక్టర్ శ్రీధర్ సబ్ కలెక్టర్ నదియా ఎమ్మెల్యే శ్రీధర్ సి పి ఓ సుదర్శన్ రెడ్డి డీఎస్పీ సుధాకర్ సిఐ వెంకటేశ్వర్లు ఎమ్మార్వో పేరు ముని ఎంపీడీవో విజయరావు సర్పంచ్ సుధాకర్ మాజీ రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అనుమలగుండం చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి సర్పంచ్ సుధాకర్ వెంకటయ్య ఎంపిటిసి హరిబాబు తెలుగుదేశం నాయకులు పోలసాని కిరణ్ కుమార్ ఆలం రమేష్ గడ్డం చెంగల్ రాజు అజయ్ బాబు మైనార్టీ నాయకులు అక్బర్ బాషా కల్లా చలపతి చిన్న రాయుడు పాల్గొన్నారు

# రైతును కరుణించని వరుణుడు

## రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని సర్పంచ్ జయచంద్ర డిమాండ్



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లె మండలంలో వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు...ఒకవైపు కరువు విలియతాండం చేస్తుంది, అటు ప్రభుత్వ సాయం అందక ఎటుతోచని దీన స్థితిలో రైతాంగం అగమ్యగోచారం ఉంది. చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీలో సుమారు 450 ఎకరాలు పైన సజ్జ, వేరు శనగ, వరి వంటి పంటలు తీవ్రంగా ఎండిపోవడం వలన రైతులు తమ ఆవేదనను చెప్పుకోలేక తల్లడిల్లుతున్నారు తల్లడిల్లుతున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ సుండుపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రభుత్వం వెంటనే రైతులకు ఆర్థిక సాయం అందెలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది, గత ప్రభుత్వంలో పెట్టుబడి సాయం క్రింద రైతుకు జూన్ మాసంలో అందించేదని ఈ కూటమి ప్రభుత్వం రైతును అన్ని విధాలా ఆదుకోవాలని చిన్నగొల్లపల్లె గ్రామ సర్పంచ్ రామా జయచంద్ర డిమాండ్ చేశారు.

# కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్ : ఎస్సై

తంబల్లపల్లి, మేజర్ న్యూస్ కర్ణాటక మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండలంలోని ఇర్రివారిపల్లి కు చెందిన రామలింగయ్య(50) కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను అక్రమంగా తీసుకు వచ్చి స్థానికులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి, రామలింగయ్య ఇంటి వద్ద సోదాలు జరపగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న 90 ఎం ఎల్ తెట్రా ప్యాకెట్లు 40 పట్టుబట్టడంతో స్వాధీనం చేసుకొని నింధితున్ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారణ అనంతరం అక్రమ మద్యం విక్రయాలపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశామన్నారు.

# విఎస్పి మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి క్రాస్ వద్ద ప్రొప్రైటర్ గొబ్బిళ్ళ చంగల్ రాయుడు సాయిచంద్ ప్రొప్రైటర్ గొబ్బిళ్ళ చంగల్ రాయుడు సాయిచంద్ నిర్వహించబోవు వి ఎస్ పి మెడికల్ షాప్ ని ఎమ్మెల్యే శ్రీధర్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి సాయి వికాస్ రెడ్డి దెబ్బలు కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రొప్రైటర్ గొబ్బిళ్ళ చంగల్ రాయుడు మాట్లాడుతూ తమ వద్ద జనరల్ మెడిసిన్ వెటర్నటి మిషన్స్ నాణ్యమైన అన్ని రకాల మందులు లభించును అని అంతేకాకుండా డోర్ డెలివరీ చేయడం జరుగుతుందని వివరాలకు 9603030397 నంబర్ కి ఫోన్ చేసి సంప్రదించవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గజేంద్ర పాల్గొన్నారు

# ఆదర్శ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

## – ఏపీఎంఎస్ ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం ఎస్టియు భవన్ నందు ఆదర్శ పాఠశాలల అన్నమయ్య, చిత్తూరు జిల్లాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.సోమవారం జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీఎంయస్ ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు 010 ద్వారా జీతాలు చెల్లిస్తున్నందున మరియు ఆదర్శ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేసినందున వెంటనే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా పరిషత్ పాఠశాలలకు ఎటువంటి సర్వీస్ రూల్స్ ఉన్నాయో అవే సర్వీస్ రూల్స్ ఆదర్శ పాఠశాలలకు కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయులకు బదిలీలు జరపాలని కోరారు. అనంతరం అన్నమయ్య,చిత్తూరు జిల్లాల నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా చెన్నూరి బాలాజీ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోహన్ మురళి,ట్రెజరర్ కె.పి.నాగరాజన్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.శ్రీను నాయక్,మహిళా జిల్లా అధ్యక్షరాలు శెట్టిపల్లి శివకుమారి,మహిళా జిల్లా కార్యదర్శి సిహెచ్ యోజన గంది,మహిళా జిల్లా ఉపాధ్యక్షరాలు కె.జయలక్ష్మిలను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరత్నం,ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్, కోశాధికారి నాగరాజన్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, మహిళా అధ్యక్షరాలు శెట్టిపల్లి శివకుమారి,మహిళా కార్యదర్శి సిహెచ్ యోజన గంది, ఉపాధ్యక్షరాలు కె.జయలక్ష్మిలతోపాటు మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదింటి ఆణిముత్యం మహేష్ యాదవ్



రామాపురం మేజర్ న్యూస్: ఇప్పుడున్న కాలంలో మెడికల్ సీటు సాధిం చాలంటే ఎంతో కష్టపడాల్సి వస్తుంది. అలాంటిది చిన్నతనంలోనే తండ్రి కోల్పోయి నిరుపేదం లో కూరుకుపోయి మెడికల్ సీటు సాధించిన మహేష్ యాదవ్ పేద విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా నిలిచాడు మండలంలోని నల్లగుట్ట పల్లి పంచాయతీ బి రాచపల్లి చెందిన పాతూరి వెంకటరమణ గంగాదేవిల కుమారుడు మహేష్ యాదవ్ చిన్నతనంలోనే తండ్రినికోల్పోయి జీవనోపాధికై తల్లి గల్ఫ్ దేశాలు వెళ్లి పోవడంతో అమ్మమ్మ దగ్గర ఉంటూ చక్కగా చదువుకుని నీట్ పరీక్షల్లో637 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 881 ర్యాంకు సాధించి ఒంగోలు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. మండలంలో నిరుపేదస్తుడైన మహేష్ యాదవ్ ఫ్రీ మెడికల్ సీట్ సాధించినందుకు మండలంలోని ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందడుగు



రాజంపేట,మేజర్ న్యూస్ పప్రథమంగా రాజంపేటలో పని చేస్తున్న ప్రతి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, వర్కింగ్ జర్నలిస్టులకు వైద్యం లో రాయితీ కల్పించాలంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంగరాజు బాలరాజును అన్నమయ్య ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం కోరింది. ఈ మేరకు రాయితీపై రాష్ట్ర నూతన అధ్యక్షుడు డాక్టర్. సంగరాజు బాలరాజు హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఉచిత ఓపి కల్పిస్తూ, వైద్యంలో కూడా రాయితీ కల్పిస్తానని మీడియా ముఖంగా హామీ ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రంగరాజు బాలరాజు తెలియజేయడం పట్ల అన్నమయ్య ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజంపేటపై ఎందుకంత కక్ష?

(మొదటి పేజీ తరువాయి)

న్నారు. దీనికి తోడు పార్లమెంటు కేంద్రంలో నిలబడే రైళ్ల సంగతి చూస్తే ఎటువంటి ప్రాధాన్యత లేని రైల్వే స్టేషన్లో నిలబడే రైలు కూడా ఇక్కడ నిలబడవు. మరి ఎంతోమంది మహామహులు ప్రాతినిధ్యం వహించిన రాజంపేటలో గత ఐదు సంవత్సరాల నుంచి రాజంపేట ప్రజలను ఇబ్బందులు గురి చేసే విధంగానే చర్యలు ఉంటున్నాయి తప్ప రాజంపేట అభివృద్ధికి మాత్రం ఎవ్వరు కనీస ఆలోచన కూడా చేయడం లేదని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. మరి రాజంపేటపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకుల తీరును ఎండగట్టేందుకు కూడా ఇక్కడి నాయకులు ముందుకు రావడం లేదంటే మరి ప్రజల చేతకానితనమే అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

**రాజంపేట ప్రజలకు ప్రజా రవాణా కష్టాలు**

రాజంపేట నుండి పెద్ద పెద్ద నగరాలకు, ముఖ్యమైన పుణ్యక్షేత్రాలకు కనీసం బస్సు సౌకర్యాలు కూడా లేకుండా తొలగించడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ రూట్లలో ఆర్టీసీకి ఆదాయం రాలేదనో లేక ఇతర కారణాలతో ఇలా బస్సులను తొలగించడం పట్ల పలువురు ప్రయాణికులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, చెన్నై, విజయవాడ, శ్రీశైలం, పెంచలకోన ఇలా అనేక ప్రాంతాలకు గతంలో బస్సులు నడిచేవి. అయితే ఇప్పుడు మాత్రం ఆ సదుపాయాలను తొలగిస్తూ ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మినీ గల్ఫ్ అంటే అందరూ కార్లలోనే ప్రయాణించారని, సామాన్య ప్రజలకు కూడా ఉంటారని, వారికి బస్సుల సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని, ఇలా అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులు గురి చేయొద్దని పలువురు హితవు పలుకుతున్నారు.

**రాజంపేటలో అభివృద్ధి ఎక్కడ?**

పార్లమెంట్ , అసెంబ్లీ కేంద్రంగా ఉన్న రాజంపేటలో అభివృద్ధి చూస్తే ముక్కున వేలు వేసుకోవాల్సిందే. ఒక్కసారి రాజంపేట పురవీధుల్లోకి వెళితే ఎక్కడ చూసినా చెత్తతో దర్శనమిస్తూ, భరించలేని దుర్వాసన వస్తూ ఉంటుంది. దీనికి తోడు వర్షాకాలం వచ్చి కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు ప్రధాన రహదారులతో పాటు, మార్కెట్, రాజంపేట చెన్నై రహదారి, ఇతర ప్రాంతాలలో చెరువులను తలపించేలా నీరు నిల్వ ఉండి ప్రజలకు ప్రత్యక్ష నరకం కనిపిస్తుంది. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని చర్యలు చూస్తే ఇది మున్సిపాలిటీ లేక మారుమూల గ్రామమా అనేలా పరిస్థితి కనిపిస్తుంది. వీధుల్లోకి వారంలో ఒక్కసారైనా చెత్త బండి వస్తుందా అని ప్రజలు ఆశగా ఎదురుచూసే పరిస్థితి రాజంపేటలో తయారయింది. ఇంక ట్రాఫిక్ సంగతి చెబితే పద్మవ్యూహమే మేలనిపించేలా ఉంటుంది. ఒక్కటేమిటి రాజంపేట ప్రజల దౌర్భాగ్యానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇందులో పాలకుల నిర్లక్ష్యమే అధిక శాతంగా కనిపిస్తుంది. అయితే ఎవరు ఎంత మోసం చేసినా, ఎంతగా ఇక్కడ ప్రజలకు సౌకర్యాలు లేకుండా చేసిన పోయిన ఎలక్షన్ లో మాత్రం ఎక్కువ డబ్బులు ఎవరు పంచితే వారికి ఓటు వేసి తమకు ప్రాంత అభివృద్ధి కంటే ఆరోజు ఖర్చు వస్తే చాలు అనుకునే పరిస్థితి ఉన్నంతకాలం రాజంపేట పై పాలకులకు ఎటువంటి ఆసక్తి ఉండదు. ఉన్న అది కేవలం రాజకీయ అవసరమే తప్ప, ప్రజా సమస్యల పరిష్కారం కోసమైతే కాదు. ఓటును అమ్ముకొని తమ ప్రాంత అభివృద్ధిని గాలి వదిలేసిన రాజంపేట ప్రజలపై ఇప్పటికైనా నాయకులు దయచూపి అభివృద్ధి దిశగా నడిపించాలని, రాజంపేట ప్రజల కు రవాణా సౌకర్యంతో పాటు, ఇక్కడ నివసించే ప్రజల కనీస సౌకర్యాలను పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

# స్వగృహ కాలనీలో మౌలిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి







రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని ఆనంద నిలయ స్వగృహ కాలనీలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆనంద నిలయ స్వగృహ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆనంద నిలయ స్వగృహ కాలనీలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, వీధిలైట్లు వంటి సమస్యలను పరిష్కరించి కాలనీని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. దీంతో రాయచోటి పట్టణంలోని ఆనంద నిలయ స్వగృహ కాలనీలో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. కాలనీ ప్రజల కోరిక మేరకు ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడి ప్రతి వీధికి వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కరెంటు మీటర్లు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి ప్రతి ఒక్కరు తమ ఇంటికి మీటర్లు బిగించుకోవాలన్నారు. కాలనీలో అవసరమైన ప్రతి చోటా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి మురికినీరు బయటకు పోయేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆనంద నిలయ స్వగృహ కాలనీ ప్రజలు మంత్రికి పలు సమస్యల గురించి అర్జీలు సమర్పించారు సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## ఘనంగా ముగిసిన శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పుజా ఉత్సవాలు

### తొమ్మిది రోజులపాటు వైభవంగా ఉత్సవాల నిర్వహణ







పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి నూలుపూజ ఉత్సవాలు 9 రోజుల పాటు కొనసాగి సోమవారం ఘనంగా ముగిశాయి .ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ఉప అర్చకులు భూపాల్ శర్మ ,నాగ పనింద్ర శర్మ, శశిధర్ శర్మ రాజసింహాశర్మల ఆధ్వర్యంలో స్వామివారికి తొమ్మిది రోజులపాటు విశేష పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అలాగే స్వామి వారి కల్యాణాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. చల్లా వంశీయుల సహకారంతో స్వామివారి ఉత్సవాలను, కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు స్వామి వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారిని పలువురు నాయకులు భక్తులు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఈవో కొట్టే వెంకటరమణ ఆధ్వర్యంలో వారి సిబ్బంది పురుషోత్తం, విజయ్ తదితరులు స్వామివారి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను చూశారు. భక్తుల కు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. 9 రోజులపాటు వైభవంగా నిర్వహించిన ఈ ఉత్సవాలు సోమవారం అత్యంత ఘనంగా ముగిశాయి.

## జీవో నెంబర్ 115ను రద్దు చేయాలి

### జిఎన్‌ఎమ్, బీఎస్సీ, ఎంఎస్సీ నర్సుల ధర్నా

### ప్రిన్సిపల్ సెక్రెటరీతో మాట్లాడిన ఎంపీ వైయస్‌అవినాష్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ ప్రభుత్వం జీవో నెంబర్ 115 ను రద్దు చేయాలని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని సోమవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ముందర నర్సులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 115ను రద్దుచేయాలని వాళ్ళు డిమాండ్ చేశారు. ముందు చదువుకునే ఉన్న నర్సింగ్ విద్యార్థులను గుర్తించాలన్నారు. జిఎన్‌ఎం, బీఎస్‌సి, ఎంఎస్‌సి, పీహెచ్డీ వ్యవస్థను గుర్తించాలన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ స్టాఫ్ నర్స్ లను రెగ్యులర్ చేయాలన్నారు. 15 సంవత్సరాల నుండి నర్సులుగా చేస్తున్న మమ్మలను ప్రభుత్వం గుర్తించకుండా కొత్తగా వచ్చిన ఏఎన్‌ఎంలను గుర్తించి నర్సు పోస్టులు వేయడం చాలా బాధాకరమన్నారు. 2014లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఉన్న వారిని రెగ్యులరేషన్ చేశారన్నారు. అదే తరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడున్న వారిని రెగ్యులైజేషన్ చేయాలన్నారు. రిజర్వేషన్ చేసేంతవరకు ధర్నా కొనసాగుతుందన్నారు.




నర్సుల ధర్నాకు మద్దతు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద ధర్నా చేస్తున్న నర్సులకు ఎంపీ అవినాష్ రెడ్డి మద్దతు పలికారు. సందర్భంగా వారి కోరికలను ఆయన అడిగి తెలుసుకుని ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబుతో శరవాణిలో మాట్లాడి నర్సుల సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, శైలజ, హారిక, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## చక్రాయపేట తెలుగుదేశంలో పార్టీలో విభేదాలు

### ప్రస్తుత ఇంచార్జీ తాళ్లపల్లె మహేశ్వర్ రెడ్డి మాకొద్దంటు పిర్యాదు

### కడప టీడిపి అద్యక్షుడు వద్దకు చేరిన పంచాయతీ

చక్రాయపేట, మేజర్‌న్యూస్: మండల ఇంచార్జీ మహేశ్వర్ రెడ్డి మాకొద్దు అంటూ సొంత పార్టీ నాయకులు,కార్యకర్తలు కలసి జిల్లా అద్యక్షుడు పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డిని కలిశారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి తన వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నడాని మిగిలిన వారికి వెన్ను చూపిస్తున్నారని శ్రీనివాసులు రెడ్డి దగ్గర మొరపెట్టుకున్నారు.ఇదే విషంపై గతంలో బీటెక్ రవి వద్ద పంచాయతీ జరిగిన ప్రయోజనం లేకపోవడంతో పొలిట్ బ్యూరో సభ్యుడు వాసును కలిసినట్లు సమాచారం. చక్రాయపేట మండలం ఇంచార్జీగా బీటెక్ రవి కుటుంబ సభ్యులు ఎవరికిచ్చిన మాకు ఇబ్బంది లేదని వారితో కలిసి పనిచేస్తామని వాసు కు తెలిపారు. 15 రోజులలోగా ఇంచార్జీ పై స్పష్టత ఇస్తానని శ్రీనివాసులు రెడ్డి వారికి హామి ఇచ్చారని మరో వర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలిపారు.


## దేవి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం



బద్వేల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి నవరాత్రి రాత్రుల ఉత్సవాల భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సుబ్బారావు కార్యదర్శి కురిసెట్టి నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా దాదాపుగా వెయ్యి అడుగుల పందిరికి పురోహితుల వేదమంత్రాలు నడుము పూజా కార్యక్రమములు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కార్యదర్శి, కమిటీ సభ్యులు పూజాది కార్య క్రమంలోపాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ఆనవాయుతి ప్రకారం మహా లయల అమావాస్య ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలు అక్టోబర్ మూడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తామని .జిల్లాలో ప్రధానపట్టణమైన ప్రొద్దుటూరు తరువాత అత్యంత వైభవపేతంగ బద్వేల్ పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగానిర్వహిస్తా మని అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మునగ చలమయ్య దరిశ వెంకటేశ్వర్లు. ఇమ్మడి శెట్టి శేఖర్ సగాళసురేష్. సంఘంసభ్యులు సముద్రాల వెంకటేశ్వర్లు సుబ్బారావు పబ్బతిసత్య నారాయణ. పెసలనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఎన్‌ఆర్‌ఐ టిడిపి యూఎస్‌ఏ బృందం భారీ విరాళం

### కేంద్రమంత్రి పెమ్మసానికి రూ.26 లక్షల చెక్కు అందజేత



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా విజయవాడతోపాటు పలు జిల్లాల్లో అపార నష్టం వాటిల్లింది. వరదల కారణంగా నష్టపోయిన వారి సహాయార్ధం ఎన్‌ఆర్‌ఐ టిడిపి యూఎస్‌ఏ బృందం తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన,జయరాం కోమటి,లోకేష్ కొణిదెల,కిషోర్ చలసాని,సతీష్ కోమన మరియు తానా సభ్యులు సోమవారం రూ. 26 లక్షల చెక్కును సోమవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చేతికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలతో హృదయ విదారక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. చాలా గ్రామాలలోని ప్రజలు సర్వం కోల్పోవడం తమను తీవ్రంగా కలిసివేసిందన్నారు. వరద బాధితులను అన్నివిధాల ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రి నారా లోకేష్,రాష్ట్రమంత్రులు చేసిన కృషి అమోఘమన్నారు. తమవంతు సహాయంగా వరద బాధితులకు రూ. 26లక్షలు అందజేయడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమాల్లో ఎన్‌ఆర్‌ఐ టిడిపి యుఎస్‌ఏ విభాగం ముందుంటుందని చేశారు.

# పీలేరులో ట్రాఫిక్ కష్టాలు...పట్టించుకోని పోలీసులు



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు పట్టణంలోని ప్రజలకు రోజురోజుకు ట్రాఫిక్ కష్టాలు ఎక్కువవుతున్నాయి. జనాభా ఎక్కువగా ఉండటంతో ద్విచక్ర వాహనాలు తోపాటు ఆటోలు కార్లు ఇతర వాహనాలు ఎక్కువ అయ్యాయి. దీనికి తోడు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. పాత బస్టాండ్ లో కూరగాయ అంగళ్లు రోడ్డుపక్కనే పెట్టుకుని అమ్ముచున్నారు అంగళు వెనుక భాగంలో ను పంచాయతీ వారు నిర్మించిన రూముల వద్ద తగినంత ఉన్నప్పటికిని తమ తమ వ్యాపారాలు బాగా జరగాలని రోడ్డు మీదకు పోటీపడి ముందుకు వచ్చేస్తున్నారు. పాత బస్టాండ్ నుండి సదుం రోడ్డు మలుపులో వాహనదారులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి దినము ఉదయం విద్యార్థు లను తీసుకుని వెళ్లే బస్సులకు ఆర్టీసీ బస్సులు దాటే సమయంలోగా ఉన్నాయి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయం పోలీసులకు తెలిసిన పట్టించుకోవడం లేదు. ఇక్కడ ట్రాఫిక్ సమస్య తీర్చడానికి ఒక కానిస్టేబుల్ అవసరం ఉంది పంచాయతీ కార్యాలయం ఎదుట తగినంత వెడల్పైన రోడ్డు ఉన్నది వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేదు అక్కడ మాత్రం ఇద్దరు పోలీసులు ఉన్నారు. పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండు క్రాస్ రోడ్డు వరకు తోపుడు బండ్లు తోపాటు ద్విచక్ర వాహనాలను నిలపడంతో ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందులు వస్తున్నాయి. ముఖ్యంగా కడప రోడ్డులో ఆర్టీసీ వారు గతంలో బస్ షెల్టర్ ను ఏర్పాటు చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా దానిని కూల్చి వేశారు. సుండుపల్లి రాయచోటి మార్గం వైపు వెళ్లే బస్సులు రోడ్డుపై ఆపి ప్రయాణికులను తీసుకుని వెళుతున్నారు. రోడ్డు ప్రక్కలు ఆటోలతోపాటు తోపుడు బండ్లు విచ్చలవిడిగా రోడ్డున ఆక్రమించుకుని ఉన్నాయి. తిరుపతి చిత్తూరు మార్గాలలో కూడా తోపుడు బండ్లు, ఆటోలు ద్విచక్ర వాహనాలు షాపులకుఎదురుగా పెట్టడంతో వినియోగదారులు కూడా ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఐదు సంవత్సరాల మునుపు పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో బ్యాంకులు పెట్రోల్ బంకులు విద్యా సంస్థలు ఎక్కువగా ఉన్నాయి. ఫుట్ పాత్ పైన తోపుడుబండ్లను పెట్టుకొని ఆటోలను కూడా పెట్టుకుని ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందులు గురి చేస్తున్నారు. మండలాల నుండి కూడా కొనుగోలుకై ఎక్కువమంది ఇదే ప్రాంతానికి వచ్చి పోతుంటారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నియంత్రించలేక పోతున్నారు. అవుట్ పోస్ట్ ఉన్నప్పటికీని పోలీస్ అధికారులు చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.


# చైతన్య సంస్థలో చిన్నారులకు టవల్స్ పంపిణీ

మదనపల్లె,మేజర్ న్యూస్ : 2021 కరోనా విపత్కర సమయం నుండి సింగపూరులో నివాసం ఉన్నటువంటి మదనపల్లి మరియు దొమ్మలపాటి కిషన్ కుమార్ సలహా మేరకు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గురించి మరియు అక్కడ ఉన్నపిల్లలు వారు చేసేవా కార్యక్రమాల గురించి తెలుసుకొని ఆనాటి నుండి నేటి వరకు ప్రతి నెల వారి దాతృత్వాన్ని చాటుతూ వస్తున్నారు వైరప్పన్ చంద్రశేఖరన్ కుటుంబ సభ్యులు.వైరప్పన్ చంద్రశేఖర రావు 62వ జయంతి సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని 95 మంది చిన్నారులకు, పదిమంది వృద్ధులకు టవల్స్, మధ్యాహ్నం భోజనం అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి, కోశాధికారి పట్నం గిరిజమాల్ వైరప్పన్ చంద్రశేఖరన్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ కరోనా విపత్కర సమయం నుండి నేటి వరకు ప్రతినెల ఆరోగ్యం విద్య, వైద్యం అన్ని కార్యక్రమాలలో తమవంతు సహాయం చేయడమే కాకుండా సింగపూర్ మరియు మలేషియా వంటి దేశాలలో మన సంస్థ గురించి తెలియజేసి అక్కడి నుంచి కూడా డొనేషన్లు పంపిస్తున్న వైరప్పన్ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు ఆజన్మాంతం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ రుణపడి ఉంటుంది.2023 జూన్ 10వ తేదీన వైరప్ప చంద్ర శేఖర్ అనా




రోగ్యంతో మరణించారు.ఆ తర్వాత కూడా చంద్రశేఖరన్ కుమార్తె శక్తి ప్రియసంస్థను సందర్శించి పిల్లల యోగక్షేమాలు కనుక్కొని తండ్రి బాధ్యతలను ఆమె తీసుకుని మన సంస్థ గురించి పలు దేశాలలో తెలియజేసి ఆమె తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియజేశారు. వైరప్పన్ చంద్రశేఖరన్ కుటుంబ సభ్యుల సేవలు చిరస్మరణీయమని కోశాధికారి గిరిజమ్మాల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వృద్ధులు చంద్రశేఖర్ చిత్రపటా నికి నివాళులర్పించి మధ్యాహ్నం భోజనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమం,వృద్ధులు పాల్గొన్నారు.

# కమ్మపాలెం గణనాథుడు నిమజ్జనం





సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం జంగాల పల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా 9 రోజులు పూజలు అందుకున్న లంబోదరుడు సోమవారం గంగమ్మ ఒడిలోకి జనసంద్ర మధ్యలో నిమజ్జనానికి బయలుదేరాడు దారి పొడుగునా భక్తులు వివిధ రకాల పూలు గణపతికి సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు వేద పండితులచే పూజలు అందుకున్న 5 కేజీల లడ్డు వేలంపాటలో రాజంపేట అసెంబ్లీ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఏటూరి నాగభూషణం నాయుడు కుటుంబీకులు 60 వేల రూపాయలకు దక్కించుకున్నారు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దారపు నేని రాజా నాయుడు కు ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీరాముల నాయుడు ఎంపీటీసీ లక్ష్మీదేవి, అయ్యప్ప నాయుడు, నాగభూషణం నాగమునిరెడ్డి చెంచయ్య నాయుడు రాజశేఖర్ యాదవ్ పార్ల శ్రీనివాసులు మనీ నాయుడు మండల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తిరుపతి నుంచి అంతర్జాతీయ విమానాలు నడపాలి

### అమెరికాకు వెళ్లిన కేంద్ర మంత్రి పెమ్మసానికి ఎన్ఆర్ఐ తెదేపానేత వినతి



సుండుపల్లె మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమానాలు నడపడానికి చర్యలు చేపట్టాలని కేంద్ర గ్రామీనాభివృద్ధి, టెలి కమ్యూనికేషన్ శాఖామంత్రి డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని కి అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల తెదేపా సీనియర్ నాయకులు తాతినేని శివకుమార్ నాయుడు సోదరుడు అమెరికాలో ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ కమిటీ ప్రతినిధి బాలాజి తాతినేని విన్నవించారు. అమెరికాకు వెళ్లిన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని కలిసి అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, కడపజిల్లా లకు చెందిన వేలాది మంది గల్ఫ్ దేశాలకు వెళ్ళి అక్కడ ఉపాధి పొందుతున్నారని అయితే గల్ఫ్ దేశాల నుంచి స్వంత ప్రాంతాలకు వచ్చి పోవడానికి తమిళనాడు లోని చెన్నై,కర్ణాటక లోని బెంగుళూరు లోని విమానాశ్రయాలకు వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు.దీంతో అధిక ఖర్చులతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,దీన్ని దృష్టిలో వుంచుకుని తిరుపతి నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపడానికి కృషి చేయాలని కోరారు.దీంతో పాటు ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని అన్నమయ్య జిల్లా సుండు పల్లె మండలం తిమ్మసముద్రం గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచడానికి సహకారం అందించాలని బాలాజి కేంద్ర మంత్రి కి వినతి పత్రం ద్వారా తెలిపారు. టి సుండుపల్లె మండలంలో టెలి కమ్యూనికేషన్, ఇంటర్ నెట్ సౌకర్యాలు సక్రమమైన అందుబాటులో లేవని మండలం లో బి ఎస్ ఎన్ ఎల్ అదనపు టవర్లు,భారత నెట్ 5జి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు బాలాజి తెలిపారు. అన్నమయ్య జిల్లా పీలేరులో లయన్స్ క్లబ్ హాస్పిటల్ నిర్మాణం తోపాటు, టి సుండు పల్లె ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని కి విన్నవించగా పూర్తి వివరాలతో సమాచారం ఇవ్వాలని మంత్రి సూచించినట్లు తెదేపా ఎన్ ఆర్ ఐ నేత బాలాజి తెలిపారు.

# పేరుకే ఇసుక ఉచితం

### ప్రభుత్వ విధానం లోప భూయిష్టం

**పోతుగుంట రమేష్ నాయుడు**



రాజంపేట మేజర్ న్యూస్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యా ల జిల్లా ఇంచార్జ్ పోతుకుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన విధంగా ప్రజలకు ఉచిత ఇసుక ఇచ్చిన ప్రభుత్వ అమలులో విధి చాలా ఇబ్బంది కరంగా ఉంది గతంలో కంటే కూడా ఒక ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు ధర ఎక్కువ పలుకుతుందని ఇది ఊరు బయట నుంచి గోల మడుగు దగ్గర నుంచి తీసుకురావాలంటే అధిక చార్జీలు అవుతున్నాయండి రాజంపేటకు అతి దగ్గరలో ఉన్నటువంటి మందరం నారాయణ నెల్లూరు నందలూరు తదితర ప్రాంతాల్లో ఇసుక నిచ్చి ప్రజలకు రవాణా సౌకర్యం ఖర్చులు తగ్గించాలని వారి కోరారు గత వారం రోజులుగా సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర వందలాదిమంది గంటలకు పడి కాపులు కాస్తున్నారని ఆయన కూడా 560 మందికి మించి తోకల్ని ఇవ్వడం లేదని సామాన్యుడికి ఇసుక అందుబాటులో లేదని భావన జిల్లా కలెక్టర్ రాజంపేట సబ్ కలెక్టర్ రాజంపేట ప్రజల మొర ఆలకించి ఉచిత విసుక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉచిత ఇసుకని చెప్పి ప్రజల నేల ఇబ్బంది పెట్టడం బాగాలేదని రాష్ట్ర ప్రభుత్వం గానీ అధికారులు కానీ సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ధరలు ఉండేటట్లు కోరుకున్న వెంటనే ఇసుక అందేటట్టు చూడాలని వారు డిమాండ్ చేశారు.

# విశాఖ ఉక్కు రక్షణకు మోడీ ప్రభుత్వాన్ని నిలదీయండి

### టిడిపి జనసేన లకు ప్రజా సంఘాలు డిమాండ్
### విశాఖ ఉక్కును ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నడుపుతాం

గోపవరం మేజర్‌న్యూస్ : సోమవారం ఉదయం స్థానిక సుందరయ్య భవనంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు విమోక్షమలు మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రోజురోజుకు ధ్వంసం చేస్తుందని అన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కావాలని నష్టాల్లోకి నెట్టి ఆదాని అంబానీ వంటి కార్పోరేట్ శక్తుల చేతుల్లో పెట్టే కుట్రలు పన్నుతుందని ప్లాంట్ పూర్తిగా మునిగిపోక ముందే టిడిపి జనసేన పార్టీలు కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని నిలదీసి ప్లాంట్ పరిరక్షణకు పూనుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సాధించాలన్నారు తమకు అధికారం ఇస్తే స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని ఆపి అభివృద్ధి పథంలో నడిపిస్తామని కేంద్ర బిజెపి రాష్ట్ర టిడిపి జనసేన కూటమి పార్టీలు ఎన్నికలలో వాగ్దానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు అధికారం చేపట్టాక మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును రోజురోజుకు అగందారంలోకి నెడుతుంటే టిడిపి జనసేన పార్టీలు చోద్యం చూడడం దుర్మార్గమన్నారు 32 మంది ప్రాణ బలిదానం ఆవేశ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును తెగ నమ్మితే ప్రజలు చూస్తూ ఊరుకోరని తగిన శాస్తి చెప్తారని వారు హెచ్చరించారు కేంద్ర బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపకపోతే తన పదవికి రాజీనామా చేసి పోరాటంలోకి దిగుతానని గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారని రాజీనామా చేయడానికి ఆయన్ని ప్రజలు గెలిపించలేదని అన్నారు అటువంటి ప్రకటనలను స్టీల్ కార్మికులు ప్రజలు విశ్వసించరని అన్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయకుండా ఒత్తిడి తీసుకురావాలని అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం ఎం డి ఏ కూటమి నుండి వైదొలగాలని వారు గుర్తు చేశారు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో మేధావులు విద్యార్థులు ప్రజలు యువత ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పోరాడుతారని వారు తెలియజేశారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ సిఐటియు నాయకులు రాయప్ప గంప సుబ్బరాయుడు రాజగోపాల్ బాలు, శౌరి నరసింహ ఐద్వా మహిళా సంఘం నాయకురాలు కె.కైరున్, బి.రామలక్ష్మమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగులకు ప్రెషర్ కుక్కర్లు గృహోపకరణాలు వితరణ

### మానవతా మూర్తి కొప్పరపు సుబ్రహ్మణ్యం చిరస్మరణీయుడు
### ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షులు కొత్త రవికుమార్





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని అమ్మవారిశాలవీధికి చెందిన విజయ్ జ్యువెలర్స్ అధినేత స్వర్గీయ కొప్పరపు శివసుబ్రహ్మణ్యం నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని, ఆయన సతీమణి చంద్రావతి, కుమారుడు కొప్పరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్ లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్త రవికుమార్ తదితరులు దివంగత సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులు నిరుపేద దివ్యాంగులకు గృహోపకరణాలైన ప్రెషర్ కుక్కర్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డిరఘునాథరెడ్డి, ఆర్యవైశ్యసంఘం జిల్లాఅధ్యక్షులు కొత్త రవికుమార్,కొప్పరపు చంద్రావతి, కొప్పరపు విజయ్ కుమార్, వికలాంగులసంఘం కార్యదర్శి ఆర్ వెంకటసుబ్బయ్య , సునీల్ కార్యవర్గసభ్యులు గంగయ్య, బషీర్, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహమ్మద్ ప్రవక్త జ్ఞాపికల ప్రదర్శన

### ప్రవక్త జ్ఞాపికలకు ప్రత్యేక ఫాతిహా నిర్వహించిన పీఠాధిపతి
### 2000 మందికి అన్నదానం



జమ్మలమడుగు రూరల్ మెజర్‌న్యూస్: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో ఘనంగా మీలాదున్నది పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమ సాయంత్రం 05:30 గంటలకు జామియా మసీదులో పీఠాధిపతి మహమ్మద్ ప్రవక్త పవిత్ర జ్ఞాపికలను భక్తులకు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో మహిళలు పురుషులు పిల్లలు పెద్దలు వేలాదిగా పాల్గొని మహమ్మద్ ప్రవక్త జ్ఞాపికలను సందర్శించి తమ జీవిత కాలంలో చేసుకున్న పాపాలు మన్నించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి జ్ఞాపికలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. మగ్రిబ్ నమాజు అనంతరం కార్యక్రమానికి హాజరైన దాదాపు 2 వేల మందికి పైగా భక్తులకు జామియా మసీదులో అన్నదానం (మటన్ బిర్యానీ) నిర్వహించారు. ప్రవక్త జ్ఞాపికలను దర్శించుకుని భక్తులందరూ తమకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, పాపాలు మన్నించాలని కోరుకున్నారు. అనంతరం పీఠాధిపతి ప్రపంచ మానవాళి క్షేమం కోసం ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు సయ్యద్ షా అసద్ పాషా ఖాద్రి, గురువులు, పీఠాధిపతి కుటుంబీకులు, మహిళలు చిన్నారులు, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈక్రాప్ పంట నమోదుకు గడువు పెంపు

తొండూరు మేజర్‌న్యూస్: స్థానిక తొండూరు మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట వేసిన రైతు కు ఈక్రాప్ నమోదు ఈనెల 16వ తేదీ వరకు గడువు ఇచ్చింది కానీ కొన్ని ప్రాంతాల వరదల కారణంగా ఈ గడువును సెప్టెంబర్ నెల ఆఖరి వరకు పొడిగించడం జరిగింది. కావున రైతులు తమ యొక్క పంట వేసినా వివరా లను మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద తమ యొక్క పంట వివరాలను నమోదు చేసుకోవాలని తొండూరు మండలం వ్యవసాయ అధి కారి ఎస్.మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు కావున రైతులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని తమ యొక్క పంటలు వివరాలను ఈ క్రాపింగ్ ద్వారా నమోదు చేసుకొని పంటల యొక్క ఇన్సూరెన్సును పొందుటకు అవకాశం కలదు.

# అత్యంత సుందరంగా మంగంపేట అర్‌అర్-5 లేఅవుట్

### మంగంపేట ముంపు బాధితులకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
### ఆర్ ఆర్ –5 లే అవుట్ లో అన్ని మౌలిక వసతులు – రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్

ఓబులవారిపల్లె, మేజర్‌న్యూస్ : మంగంపేట ముంపు బాధితులకు కేటాయించిన అర్ అర్–5 లేఅవుట్ అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ ముంపు బాధితులకు కేటాయించిన ఆర్ ఆర్–5, లే అవుట్ నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... మంగపేట ముంపు బాధితులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ గ్రామాలలో గ్రామస్తుల కోరిక మేరకు లేఅవుట్లో అన్ని మౌలిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్ నందు సిసి రోడ్డు, డ్రైనేజ్, స్కూల్ బిల్డింగ్, ఎలెక్ట్రికల్, ప్లే గ్రౌండ్, బరియల్ గ్రౌండ్, పార్క్ తదితర మౌలిక వసతులన్నీ లేఅవుట్ లో కల్పిస్తున్నామన్నారు. కాలనీ నందు విశాలమైన రోడ్లు ఉన్నాయని రోడ్డు కిరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. అనంతరం రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ....ఆర్ అండ్ ఆర్ 5 లే అవుట్ లో ప్రత్యేక వసతులతో కూడిన పార్కు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి సురక్షితమైన ప్రాంతాలకు తరలించడం ప్రతి ఒక్కరూ గమనించదగ్గ విషయమన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆర్ అండ్ ఆర్ 5 లేఔట్ నిర్మించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ లేఔట్ లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడం అవుతుందన్నారు. అనంతరం మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రైల్వేకోడూరు టిడిపి



ఇన్చార్జి రూపానంద్, రాజంపేట సబ్ కలెక్టర్ నదియాదేవి, తాసిల్దార్ పేరుమున్ని, ఏపీ ఎస్పీడీసీఎల్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.